పౌష్టికాహారం పంపిణీ

మల్కాపురం: గుల్లలపాలెం వుడా కాలనీ మైదానంలో బాక్సింగ్,కరాటే ఉచిత శిక్షణ ఇస్తున్నారు. చిన్నారులకు వైఎస్సార్‌సీపీ నాయకుడు మల్లేశ్వరరావు పౌష్టికాహారం అందించారు.













నాలుగేళ్లలో నవశకానికి నాంది


బెహరా భాస్కరరావుకు కేక్ తినిపిస్తున్న నాయకులు


వుడాలేఅవుట్ కార్యాలయంలో రెహమాన్‌కు కేక్ తినిపిస్తున్న జియ్యాని శ్రీధర్


61వ వార్డులో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ సుధ, బద్రీనాథ్


కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపిస్తున్న కార్పొరేటర్ నాగేశ్వరరావు

సింథియా: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి మంగళవారంతో నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా పశ్చిమ నియోజకవర్గంలో నాయకులు సంబరాలు చేసుకున్నారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేసి తినిపించుకున్నారు. నాలుగేళ్ల పాలనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవశకానికి నాంది పలికారని ఆ పార్టీ పశ్చిమ నియోజకవర్గ పరిశీలకుడు ఎస్ఏ రెహమాన్ అన్నారు. ➡ జీవీఎంసీ 63వ వార్డు చింతల్లోవలో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పిలక రామ్మోహనరెడ్డి ,ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించి, అనంతరం పేదలకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ➡ జీవీఎంసీ 62వ వార్డు పరిధి గుడివాడ అప్పన్నకాలనీలో వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ➡ జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీలో వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

మల్కాపురం: జీవీఎంసీ 60వ వార్డు గుల్లలపాలెం చింతచెట్టు సెంటర్ వద్ద మంగళవారం మాజీ ఎమ్మెల్యే ఎస్ఏ రెహమాన్ కేక్ కట్ చేసి నాయకులు,కార్యకర్తలకు తినిపించారు. ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్, కార్పొరేటర్ కొణతాల సుధ, కొల్లి నూకరెడ్డి,బూస అప్పలరెడ్డి పాల్గొన్నారు. ➡ 59వ వార్డు పరిధిలో జరిగిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ సురేష్‌యాదవ్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ➡ 58వ వార్డు గుల్లలపాలెంలో వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య, వార్డు పార్టీ అధ్యక్షుడు కృష్ణ కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు.

వాడవాడలా నాలుగేళ్ల పండగ

గోపాలపట్నం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా పలువార్డుల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ 52వ వార్డు మర్రిపాలెం వుడాలేఅవుట్‌లోని పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో పరిశీలకుడు ఎస్ఏ రెహమాన్ కేక్ కత్తిరించారు. ఆయనకు డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ కేక్ తినిపించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ కృష్ణ, శ్రీదేవి వర్మ పాల్గొన్నారు. ➡ గోపాలపట్నంలోని జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ఇంటి వద్ద ఘనంగా నిర్వహించారు. ఆయన కేక్ కత్తిరించి పంచిపెట్టారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గుణిశెట్టి శ్రీనివాసరావు, అప్పలస్వామి నాయుడు పాల్గొన్నారు. ➡ జీవీఎంసీ 90వ వార్డు పార్టీ కార్యాలయం వద్ద వార్డు అధ్యక్షుడు చుక్క ప్రసాదరెడ్డి కేక్ కట్ చేశారు.


రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

మల్కాపురం: సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 61వ వార్డు వెంకన్నపాలెంలోని సీఐటీయూ కార్యాలయం వద్ద మల్కాపురం జోన్ కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి జెండా ఎగురవేసి వందనం చేశారు.ఆయన మాట్లాడుతూ సీఐటీయూ ఎంతో మంది కార్మికుల సమస్యలను పరిష్కరించిందన్నారు. కార్యక్రమంలోనాయకులు పెంటారావు తదితరులు పాల్గొన్నారు.అనంతరం 60వ వార్డు గుల్లలపాలెం వద్ద, 59వ వార్డు లేబర్ సెంటర్ వద్ద సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

మంచినీటి ట్యాంకుల పరిశీలన

మల్కాపురం: ఇళ్లలోని మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని మలేరియా నివారణ విభాగం అధికారి రవి అన్నారు. ట్యాంక్‌ల్లో రోజుల తరబడి నీటిని నిల్వ ఉంచరాదని సూచించారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా జీవీఎంసీ 58,61వ వార్డుల పరిధిలో పలు ఇళ్లపై ఉండే వాటర్ ట్యాంకులను మంగళవారం పరిశీలించారు. వాటర్ ట్యాంక్‌లకు పై కప్పు లేని యజమానులను హెచ్చరించారు. మంచినీటిలోనే డెంగ్యూ దోమలు విజృంభిస్తాయని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మలేరియా విభాగ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోటీలతో ప్రతిభ వెలుగులోకి..


మల్కాపురం: పోటీ ఉంటేనే మన ప్రతిభ వెలుగులోకి వస్తుందని జిల్లా ఎస్ఎస్ఏస్ ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మంగళవారం గ్రంథాలయం ఆవరణలో చిన్నారులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి అంశంలో ఆరోగ్యకర పోటీ ఉండాలన్నారు. కార్యక్రమంలో రచయిత బి.సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాలెం రైతు బజారులో స్వచ్ఛతే సేవ

గోపాలపట్నం: జీవీఎంసీ 52వ వార్డు మర్రిపాలెం వుడాలేఅవుట్‌లోని మర్రిపాలెం రైతు బజారులో మంగళవారం స్వచ్ఛతే సేవా కార్యక్రమం నిర్వహించారు. రైతు బజారు ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను రైతులు, వినియోగదారులు ,సిబ్బంది సంయుక్తంగా తొలగించారు. కార్యక్రమంలో ఈవో వరహాలు, సహాయకుడు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా

గోపాలపట్నం: రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని నగరపోలీస్ కమిషనర్ త్రివిక్రమ్‌వర్మ సూచించారు. ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్‌తో పాటు సమీపంలోని ఏసీపీ కార్యాలయాలను మంగళవారం సీపీ ఆకస్మికంగా సందర్శించారు. లా అండ్ ఆర్డర్ వెస్ట్ సబ్ డివిజన్ కార్యాలయంలో కేసుల నమోదు, దర్యాప్తు విధానాలను పరిశీలించారు. మహిళలపై దాడులు జరగకుండా దిశ యాప్‌పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. డివిజన్ పరిధిలోని అన్ని స్టేషన్ల పనితీరుపై ఆరా తీశారు. ట్రాఫిక్ స్టేషన్, వెస్ట్ సబ్ డివిజన్ క్రైం ఏసీపీ కార్యాలయంలోనూ తనిఖీలు చేశారు. కార్యక్రమంలో వెస్ట్ ఏసీపీ అన్నెపు నర్సింహమూర్తి, క్రైం ఏసీపీ సునీల్, సీఐ బీఎండీ ప్రసాద్, ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు సిబ్బంది పాల్గొన్నారు.


వెస్ట్ ఏసీపీ కార్యాలయంలో కేసులపై ఆరా తీస్తున్న సీపీ త్రివిక్రమ్ వర్మ









